ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 14-09-2026 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సామాజిక, ఆర్థిక అభివృద్ధికి అన్ని దేశాల సంక్షేమానికి ఇంధన భద్రత ఒక కీలకమైన పునాది అని బ్రిక్స్ సభ్య దేశాల నాయకులు చెప్పారు.

2. దేశంలో అనేక భాషలు, మాండలికాలు ఉన్నప్పటికీ, భారతీయ భావన, దేశ స్వరం ఒక్కటిగానే ఉండాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.

3. ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు, నేపాల్ విద్యుత్ ప్రాధికార సంస్థకు రోజుకు పద్దెనిమిది గంటల విద్యుత్ సరఫరాకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

4. ఆగస్టు నెలలో దేశ రిటైల్ ద్రవ్యోల్బణం వార్షిక ప్రాతిపదికన 4.82 శాతానికి పెరిగింది.

-----------------------------

**BRICS - SUMMIT**

జాతీయ భద్రతకు, సామాజిక, ఆర్థిక అభివృద్ధికి, , అన్ని దేశాల సంక్షేమానికి ఇంధన భద్రత ఒక కీలకమైన పునాది అని బ్రిక్స్ సభ్య దేశాల నాయకులు చెప్పారు. న్యూఢిల్లీలో రెండు రోజుల పాటు జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో, ఇంధన మార్కెట్ స్థిరత్వాన్ని బలోపేతం చేస్తూ, విభిన్న వనరుల నుండి ఇంధన సరఫరాకు అంతరాయం కలగకుండా చూడటం, కీలకమైన ఇంధన మౌలిక సదుపాయాలను పరిరక్షించడం ద్వారా ఇంధన భద్రతను పెంపొందించాల్సిన అవసరాన్ని సభ్య దేశాలు ప్రముఖంగా ప్రస్తావించాయి. ఈ శిఖరాగ్ర సదస్సు లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ... సాంకేతిక పరిజ్ఞానం, కీలక ఖనిజాల దుర్వినియోగం ప్రగతికి అవరోధంగా మారవచ్చని హెచ్చరించారు. పటిష్టత, ఆవిష్కరణ,

సహకారం  సుస్థిరత కోసం భవిష్యత్తు నిర్మాణం' అనే ఇతివృత్తంతో భారత్ ఈ శిఖరాగ్ర సదస్సు ను నిర్వహించింది.ఈ సమావేశంలో ప్రజల కేంద్రీకృత అభివృద్ధి, గ్లోబల్ సౌత్ ప్రయోజనాలే ప్రధాన అంశంగా చర్చలు జరిగాయి.  అలాగే భౌగోళిక, రాజకీయ ,ఆర్థిక సమస్యలపై సమిష్టి లక్ష్యాన్ని వివరించే న్యూఢిల్లీ డెకరేషన్ 2026 కూడా ఈ సదస్సు లో ఆమోదం పొందింది.

**NSD**

------------------------

**HM- MUMBAI HINDI DIVAS**

భారతదేశ సంస్కృతి, సాహిత్యం ఒక తామర పువ్వు వంటివని, అందులోని ప్రతి ప్రాంతీయ భాషా ఒక రేకును సూచిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఒక రేకు పోయినా మొత్తం తామర పువ్వు అందం తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. అన్ని ప్రాంతీయ భాషలకు తగిన గౌరవం మర్యాదను కల్పిస్తూనే, హిందీ భాష కీలక పాత్ర పోషించాలని అమిత్ షా చెప్పారు. నవీ ముంబైలో రెండు రోజుల పాటు జరిగే హిందీ దివస్ 2026 ,ఆరవ అఖిల భారత రాజభాష సమ్మేళనం కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. భారతదేశంలో అనేక భాషలు, మాండలికాలు ఉన్నప్పటికీ, భారతీయ భావన, దేశ స్వరం ఒక్కటిగానే ఉండాలని కేంద్ర హోం మంత్రి అన్నారు. భాషా వైవిధ్యమే దేశానికి బలం అని, వివిధ భారతీయ భాషల మధ్య సమాచార సేవలకు హిందీ ఒక సమర్థవంతమైన వారధిగా పనిచేసి, జాతీయ సమైక్యతను బలోపేతం చేయగలదని హోంమంత్రి పేర్కొన్నారు.

**S/B – AMIT SHAH**

ఈ సందర్భంగా, అధికారిక భాషా రంగంలో విశేష కృషి , సహకారం అందించినందుకు పదకొండు సంస్థలు,వ్యక్తులను సత్కరించారు. వందేమాతరం ఇతివృత్తంగా రూపొందించిన నెలవారీ పత్రిక 'రాజభాష భారతి' ప్రత్యేక సంచికను , అలాగే మూడు పుస్తకాలను మంత్రి ఆవిష్కరించారు. 'భారతి' బహుభాషా అనువాద యాప్‌ను కూడా ఆవిష్కరించారు.

**NSD**

------------------------

**NEPAL POWER EXPORT**

ఈ నెల 13 నుండి ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు, నేపాల్ విద్యుత్ ప్రాధికార సంస్థకు రోజుకు పద్దెనిమిది గంటల పాటు విద్యుత్ సరఫరాకు విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ముజఫర్‌పూర్ - ధల్కేబార్ లైన్ ద్వారా 600 మెగావాట్ల వరకు, తానక్‌పూర్ - మహేంద్రనగర్ లైన్ ద్వారా 54 మెగావాట్ల వరకు ఎగుమతికి ప్రభుత్వ ఆమోదం లభించిందని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇటీవలి వరదల కారణంగా నేపాల్‌లోని జలవిద్యుత్ మౌలిక సదుపాయాలకు భారీ మొత్తంలో నష్టం వాటిల్లింది. దీనివల్ల దేశీయ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం తగ్గి, అదనపు విద్యుత్ అవసరం ఏర్పడింది. ఈ క్లిష్ట సమయంలో నేపాల్ తన విద్యుత్ అవసరాలను తీర్చుకోవడానికి కేంద్ర ప్రభుత్వ ఆమోదం సహాయపడుతుందని, అలాగే భారత్-నేపాల్ మధ్య ఉన్న సన్నిహిత, దీర్ఘకాలిక ఇంధన సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**------------------------**

**VINAYAKA**

దేశవ్యాప్తంగా వినాయక చవితి పండుగను ఈరోజు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. జ్ఞానం, ఐశ్వర్యం, అదృష్టానికి ప్రతీక అయిన వినాయకుడి జన్మదినాన్ని ఈ రోజు జరుపుకుంటారు. పది రోజుల పాటు జరిగే వేడుకల్లో ప్రజలు తమ ఇళ్లలో వినాయకుడి మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేస్తారు.

**NSD**

**------------------------**

**MAHA GANESHOTSAV**

కాలుష్యాన్ని తగ్గించి, సాంప్రదాయ పద్ధతిలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముంబైలోని తన నివాసంలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి, పూజలు చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముంబైతో పాటు మహారాష్ట్ర వ్యాప్తంగా పది రోజుల పాటు జరిగే గణేష్ ఉత్సవాలు ఈరోజు ప్రారంభమయ్యాయి.

**NSD**

------------------------

**PM SEMICON India 2026**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారం నాడు న్యూఢిల్లీలోని యశోభూమిలో ఐదవ 'సెమికాన్ ఇండియా 2026' సదస్సును ప్రారంభిస్తారు. ఈ సదస్సులో 600 మందికి పైగా ఎగ్జిబిటర్లు, 300 అంతర్జాతీయ సంస్థలు, 40కి పైగా దేశాల ప్రతినిధులు పాల్గొంటారు. ఈ ప్రదర్శనలో ఆరు దేశాల పెవిలియన్‌లు, పన్నెండు రాష్ట్ర ప్రభుత్వాల పెవిలియన్‌లతో పాటు ప్రత్యేకంగా ఒక స్టార్టప్ పెవిలియన్ కూడా ఏర్పాటు చేస్తారు.

**NSD**

------------------------

**INDIA MERCOSUR-PTA**

భారత్, మెర్కోసూర్ దేశాల మధ్య డిజిటల్, కాగిత రహిత వాణిజ్యాన్ని ప్రోత్సహించేందుకు, ఇండియా-మెర్కోసూర్ ప్రాధాన్యతా వాణిజ్య ఒప్పందంపై ఇరుదేశాలు సంతకాలు చేశాయి. భారత్, మెర్కోసూర్ దేశాల మధ్య కాగిత రహిత వాణిజ్యాన్ని సులభతరం చేసేందుకు, లావాదేవీ ఖర్చులు, సమయాన్ని తగ్గించేందుకు, ప్రస్తుత ఇండియా-మెర్కోసూర్ ఒప్పందం కింద ప్రాధాన్యతా వాణిజ్య సామర్థ్యాన్ని మెరుగుపరచేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉరుగ్వే విదేశాంగ మంత్రి మారియో లుబెట్కిన్ సమక్షంలో, వాణిజ్య కార్యదర్శి రాజేష్ అగర్వాల్, భారత్ లో ఉరుగ్వే రాయబారి అల్బెర్టో గువానీ, పరాగ్వే రాయబారి ఫ్లెమింగ్ రౌల్ దువార్తే రామోస్ ఈ ప్రోటోకాల్‌పై సంతకం చేశారు.

**NSD**

------------------------

**GUJ-BHUPENDRA YADAV**

మిష్టి పథకం కింద కచ్‌లో 27,000 హెక్టార్లలో మడ అడవుల పెంపకం తో గుజరాత్ ఒక

ప్రధాన పర్యావరణ మైలురాయిని సాధించి, తన 29,000 హెక్టార్ల లక్ష్యంలో గణనీయమైన భాగాన్ని పూర్తి చేసిందని కేంద్ర పర్యావరణ, అటవీ వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ ప్రకటించారు. స్థానిక తీరప్రాంత ప్రజలు, సరిహద్దు భద్రతా దళం -BSF చురుకైన భాగస్వామ్యంతో, అక్కడి పరిస్థితులకు అనుగుణంగా ఉండే మడ సముద్రపు నాచు జాతులను పెంచడానికి ఏర్పాటు చేసిన జాఖౌలోని సైన్స్ నర్సరీని మంత్రి తన బృందంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గుజరాత్‌లో తీరప్రాంత జీవవైవిధ్యాన్ని పరిరక్షించడానికి , అంతరించిపోతున్న వన్యప్రాణులను రక్షించడానికి ఇటువంటి కీలక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

**NSD**

------------------------

**DELHI SEVA SANKALP**

నెల రోజుల పాటు జరిగే సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా, ఢిల్లీ ప్రభుత్వం 13 వేల 800 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రజా సేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా చేపడుతున్న ఈ కార్యక్రమం, ఈ నెల 17న ప్రారంభమై అక్టోబర్ 17న ముగుస్తుంది. ఈ సందర్భంగా ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా విలేఖర్లతో మాట్లాడుతూ... ప్రజలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తూనే, ప్రధాన మంత్రి ఢిల్లీ అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇచ్చారని ముఖ్యమంత్రి రేఖ గుప్తా పేర్కొన్నారు. మోదీ 12 ఏళ్ల పదవీకాలంలో ఢిల్లీ అభివృద్ధి కోసం చేపట్టిన పనులు అపూర్వమైనవని ఆమె తెలిపారు.

**NSD**

------------------------

**JITENDRA- POST DEPARTMENT**

అఖిల భారత పోస్టల్ శాఖ ఉద్యోగ సంఘాల ప్రతినిధి బృందం ఈరోజు న్యూఢిల్లీలో సిబ్బంది, పెన్షన్ల శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌తో సమావేశమైంది. ఈ సందర్భంగా ఈ బృందం

ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు పెన్షనర్లకు సంబంధించిన వివిధ అంశాలపై మంత్రితో చర్చించింది. దేశ పోస్టల్ శాఖను పునరుద్ధరించినందుకు, ఆధునిక, పౌర కేంద్రీకృత సేవా నెట్‌వర్క్ గా పోస్టల్ శాఖను మార్చినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఈ ప్రతినిధి బృందం కృతజ్ఞతలు తెలిపింది. ఈ మార్పులు ఇండియా పోస్ట్ పాత్రను గణనీయంగా విస్తరించాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. నేడు పోస్ట్ మ్యాన్, బ్యాంకింగ్, ఇతర ముఖ్యమైన సేవలను నేరుగా పౌరుల చెంతకు చేరుస్తున్నాడని అన్నారు. పోస్టల్ శాఖకు చెందిన దేశవ్యాప్త నెట్‌వర్క్ ఒక విలువైన ప్రజా సేవా వనరు అని, తెలిపారు.

**NSD**

------------------------

**CPI- AUGUST**

ఆగస్టు నెలలో దేశ రిటైల్ ద్రవ్యోల్బణం వార్షిక ప్రాతిపదికన 4.82 శాతానికి పెరిగింది. ఈ ఏడాదిలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన 4 శాతం పై ఎక్కువ నమోదవడంఇది వరుసగా మూడవ సారి. జులైలో నమోదైన 4.45 శాతంతో పోలిస్తే ఆగస్టులో ద్రవ్యోల్బణం మరింత పెరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం 5.23 శాతానికి పెరగగా, పట్టణ ప్రాంతాల్లో 4.31 శాతానికి చేరిందని కేంద్ర గణాంకాలు కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ పేర్కొంది. అఖిల భారత వినియోగదారుల ఆహార ధరల సూచీ ఆధారంగా గత నెలలో ఆహార ద్రవ్యోల్బణం 5.95 శాతంగా నమోదైంది.

**NSD**

------------------------

**IMD WEATHER**

గుజరాత్‌లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రేపటి వరకు హర్యానా, చండీగఢ్, పంజాబ్, రాజస్థాన్, ఒడిశా, బీహార్‌లలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది. రానున్న రెండు రోజుల్లో

అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయాలలో కూడా ఇలాంటి వాతావరణ పరిస్థితులే ఉండే అవకాశం ఉందని తెలిపింది.

**NSD**

**-------------------------**

Prime Minister Narendra Modi will inaugurate the fifth edition of SEMICON India 2026 at Yashobhoomi New Delhi on Wednesday. It will bring together over 600 exhibitors, 300 International Companies and delegations from more than 40 countries. The exhibition will feature six country pavilions and twelve State Government pavilions, along with a dedicated Startup Pavilion.

**<><><>**

The festival of Ganesh Chaturthi is being celebrated today across the country with great devotion. The day marks the birth of Lord Ganesha, who is a symbol of wisdom, prosperity and good fortune. Also known as Vinayaka Chaturthi or Ganesh Utsav, the day marks the beginning of ten day long festivities during which people place clay idols of Lord Ganesha at their homes and worship them.

**<><><>**

The India Meteorological Department (IMD) has issued an orange colour warning for very heavy rainfall over Gujarat for the day. Heavy rainfall is also expected over Haryana, Chandigarh, Punjab, East Rajasthan Odisha and Bihar till tomorrow. Similar weather conditions are expected over Arunachal Pradesh, Assam and Meghalaya during the next two days.

The Met Department said that thunderstorms and lightning conditions will continue over Uttarakhand, Andhra Pradesh, Karnataka, Tamil Nadu, Puducherry, Karaikal, Kerala, and Mahe till tomorrow. Meanwhile in Delhi, the Weather Agency has forecast a very light to light rainfall for this evening.

**<><><>**

**NEELAM DP-I 14.09.2026**
**NEPAL POWER EXPORT**

The Ministry of Power has accorded approval for the export of power for eighteen hours a day to Nepal Electricity Authority from 13 September 2026 to 31 December this year. The Ministry said approval has been given for upto six hundred Megawatt of export through Muzaffarpur - Dhalkebar line and upto 54 Megawatt through Tanakpur - Mahendranagar line. The recent floods have caused significant damage to hydropower infrastructure in Nepal, reducing its domestic power generation capacity and creating an additional requirement for electricity. The Ministry said that the approval will help Nepal meet its power requirements during this difficult period and further strengthen the close and longstanding energy cooperation between India and Nepal. It added that India remains committed to supporting Nepal and strengthening bilateral cooperation in the energy sector.

**SAKLEN/1357 HRS**

**NEELAM : JATIN EP-I**
**14.09.2026**
**HM- MUMBAI HINDI DIVAS**

Union Home Minister Amit Shah today said that India's culture and literature are like a lotus, with each regional language representing one of its petals. He said if even one petal is lost, the beauty of the entire lotus diminishes. He stressed that Hindi should play a central role while ensuring due respect and dignity to all regional languages. Mr. Shah was speaking after inaugurating the two-day Hindi Diwas 2026 and the sixth Akhil Bharatiya Rajbhasha Sammelan at Navi Mumbai.

The Union Home Minister said that though India has many languages and dialects, the Indian sentiment and the voice of the nation must remain one. He said linguistic diversity is the strength of the country and Hindi can serve as an effective bridge of communication among the various Indian languages, thereby strengthening national unity. He also lauded Maharashtra for its multilingual culture.

On the occasion, eleven institutions and individuals were honoured for outstanding work and contributions in the field of the Official Language. A special commemorative issue of the Rajbhasha Department's monthly magazine, Rajbhasha Bharati, centred on Vande Mataram, was and three books were also unveiled. The Bharati Multilingual Translation App was inaugurated and Bhasha Kunj, the country's first data centre dedicated to Indian languages, was launched.

Minister of State for Home Affairs Nityanand Rai, Deputy Chief

Ministers Eknath Shinde and Sunetra Pawar, Joydeep Chattopadhyay, a fifth-generation descendant of Bankim Chandra Chattopadhyay, several Members of Parliament, scholars, litterateurs, educationists and senior officials were present at the event.

**<><><>C PRARTHNA/MUMBAI/MAIL/15011 HRS**

**NEELAM DP-1 14.09.2026**

**BRICS - SUMMIT**

BRICS leaders have stressed that energy security is a crucial foundation for social and economic development, national security and the welfare of all nations. During the two day BRICS summit held in New Delhi, the member nations highlighted the need to enhance energy security by ensuring energy market stability and maintaining undisrupted flows of energy from diverse sources and protection of critical energy infrastructure. During the Summit, Prime Minister Narendra Modi cautioned that the weaponisation of technology and critical minerals could become a hurdle to progress. More from our correspondent.

**(V/C - DIPENDRA/AMAN)**

***India hosted the summit under the theme Building for Resilience, Innovation, Cooperation and Sustainability, placing people-centred development and the interests of the Global South at the heart of its presidency. The most significant outcome of the BRICS summit was the adoption of the New Delhi Declaration, which outlined the shared position on major geopolitical and economic issues. On the situation in West Asia, BRICS leaders called for maximum restraint, dialogue and diplomacy, and stressed the need to protect civilians and civilian infrastructure. The leaders strongly condemned terrorism in all its forms and manifestations and reiterated their commitment to a policy of zero tolerance towards terrorism. A consensus was reached on a 'BRICS Integrated Early Warning System' for the prevention of and response to infectious diseases. This summit was highly significant from the perspective of global politics, the economy, and multilateral cooperation. With Dipendra Kumar, Aman Yadav, Akashvani News Delhi.***

**<><>DIPENDRA/1341**

**BISHAL:HC EP-I**
**14.09.2026**
**GUJ-BHUPENDRA YADAV**

Union Minister for Environment, Forest and Climate Change Bhupender Yadav announced that Gujarat has achieved a major environmental milestone by completing mangrove plantation across 27,000 hectares in Kutch under the 'MISHTI' scheme, accomplishing a significant portion of its 29,000-hectare target.

The Minister, along with his team, visited the scientific nursery in Jakhau, which was established to raise mangrove and seaweed species adapted to local tidal conditions, with active participation from local coastal communities and the Border Security Force (BSF). Speaking to reporters today, Mr Yadav highlighted key initiatives to preserve coastal biodiversity in Gujarat and protect endangered wildlife.

**Byte- Bhupendra Yadav (Attached)**

As part of wildlife protection and the Cheetah Project, 33 patrolling and rescue vehicles were flagged off for the forest department. Additionally, the Union Minister also inaugurated the 'Saira Van Kavach' under the 'Ek Ped Maa Ke Naam' campaign, featuring over 10,000 plants of 49 species across one hectare, along with apiculture setups.

**<><>Aparna**

**Khunt/Ahmedabad/MAIL/1534**

**BISHAL EP-I**
**14.09.2026**
**DELHI SEVA SANKALP**

The Delhi Government will inaugurate projects and lay foundation stones for schemes worth 13 thousand 800 crore rupees during the month-long Seva Sankalp Abhiyan. The campaign, marking Prime Minister Narendra Modi's 25 years in public service will begin on 17th of this month and conclude on 17th October. Addressing a press conference, Delhi Chief Minister Rekha Gupta urged the people to participate in the campaign enthusiastically. She said that special camps will be organised across all 70 assembly constituencies of the national capital to directly reach the public for the campaign.

**BYTE- REKHA GUPTA**

The Chief Minister said that while advancing the vision of a Viksit Bharat, the Prime Minister has also given priority to the development of Delhi. She added that the work undertaken for the development of Delhi during the Mr Modi's 12-year tenure has been unprecedented.

**BYTE- REKHA GUPTA**

**<><>SAKLEN/SHIVANG/1640**

**BISHAL EP-I**

**14.09.2026**

**JITENDRA- POST DEPARTMENT**

A delegation of representatives of All India employee organisations of the Department of Posts today met Minister for Personnel, Public Grievances and Pensions Dr Jitendra Siingh in New Delhi and discussed the transformation of postal services as well as various matters concerning employees, employee organisations and pensioners. The delegation hailed the Government for reinventing India Post and thanked Prime Minister Narendra Modi for turning it into a modern, citizen-centric service network. They said that the changes have significantly expanded the role of India Post and brought a wide range of citizen-centric services closer to people across the country.

During the interaction, the Minister said that the transformation of India Post is reflected in the changing role of the postman, who today is increasingly taking banking and other essential services directly to citizens. He added that the vast nationwide network of the Department of Posts is a valuable public-service asset and can be utilised more extensively for government programmes, citizen outreach and last-mile delivery.

**SHIVANG/PRIYA/1712 HRS**

**BISHAL EP-I**

**14.09.2026**

**CPI- AUGUST**

India’s retail inflation accelerated to 4.82 per cent in August on an annual basis, remaining above the Reserve Bank of India’s target of four per cent for the third consecutive month this year. The August inflation reading was higher than the 4.45 per cent recorded in July as food prices remained elevated.

According to data released by the Ministry of Statistics and Programme Implementation, inflation in rural areas increased to 5.23 per cent, while in urban regions it rose to 4.31 per cent. The food inflation rate, based on the All India Consumer Food Price Index, stood at 5.95 per cent last month, up from 5.52 per cent in the preceding month.

According to the data, the increase in inflation during the last month was mainly attributed to rising prices in personal care, social protection, restaurants and accommodation services, food, beverages and intoxicants. The top items showing high inflation at the all India combined level included Silver, Gold, Diamond and Platinum Jewellery, Ginger, Onion and Garlic. In contrast, items with lowest inflation included Tomato, Potato, Car, Lady’s finger, Parwal and Kundru.

**<><>DRISHTI/AYUSHI/MM/1701**

**BISHAL EP-I**
**14.09.2026**
**INDIA MERCOSUR-PTA**

India and MERCOSUR have signed the First Additional Protocol to the India-MERCOSUR Preferential Trade Agreement (PTA)
marking an important step towards facilitating paperless trade and modernising customs procedures between India and the MERCOSUR countries. Ministry of Commerce and Industry said the move is expected to facilitate the transition towards digital and paperless trade documentation, reduce transaction costs and processing time associated with the issuance and verification of Certificates of Origin, and improve the efficiency of preferential trade under the existing India-MERCOSUR.

The Protocol was signed by Commerce Secretary, Rajesh Agarwal, Ambassador of Uruguay to India, Alberto Guani, and Ambassador of Paraguay to India, Fleming Raul Duarte Ramos, in the presence of the Minister of Foreign Affairs of Uruguay Mario Lubetkin. The signing also represents a significant step in the ongoing engagement between India

and MERCOSUR to further strengthen and expand their trade and economic partnership.  The India-MERCOSUR PTA was signed on 25th of January in 2004 and entered into force on the 1st of June in 2009. The Agreement provides preferential tariff concessions on 450 tariff lines by India and 452 tariff lines by the MERCOSUR side. MERCOSUR is a South American economic and political trade bloc founded in 1991.

**<><>RISHU/PRIYA/1704 HRS BISHAL:HC**

**EP-I 14.09.2026**

**MAHA GANESHOTSAV**

Maharashtra Chief Minister Devendra Fadnavis appealed to people to celebrate Ganeshotsav in a traditional manner while minimising pollution. He was speaking to reporters after installing and worshipping the Lord Ganesha idol at his official residence, 'Varsha', in Mumbai. The ten-day Ganeshotsav began across Maharashtra, including Mumbai, today. More from our Mumbai correspondent…

**<><><>C PRARTHNA/ MADHURI PANGE/MUMBAI/MAIL/1551**